ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 11, నవంబరు, 2014

తెలంగాణ రావాలని మొక్కులు మొక్కుకుని, టిఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రార్థనలు చేసిన ఓ తెలంగాణ వాది కల ఫలించింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు సమక్షంలోనే ఆ తెలంగాణ వాది దీక్ష విరమించిన అద్భుత ఘట్టానికి సెక్రటేరియట్ వేదిక అయ్యింది. ఆదిలాబాద్ జిల్లా ముదోల్ నియోజకవర్గం కుబీర్‌కు చెందిన ఫిరాజి తెలంగాణ వచ్చే వరకు చెప్పులు వేసుకోనని దీక్ష బూనాడు. తెలంగాణ రాష్ట్రం బిల్లు వచ్చిన తరువాత టిఆర్ఎస్ అధికారంలోకి రావాలని దీక్షను కొనసాగించాడు. ఆ రెండు సాకారం కావడంతో మంగళవారం సాయంత్రం ముదోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో కలిసి సచివాలయానికి వచ్చారు. కేసిఆర్ ఆయనను పలకరించి దీక్షను విరమింపజేశారు. ఆయనతో చెప్పులు తొడిగించారు. తన దీక్షకు తగ్గ ఫలితం దక్కిందని, కేసిఆర్ సమక్షంలో దీక్ష విరమించడం మరుపురాని సంఘటన అని ఫిరాజి అన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం